# కార్తీకచలిమిళ్ళనోము

పూర్వము ఒకానొక రాజ్యములో రాజుగారి కూతురు, మంత్రి గారి కూతురు కార్తీక చలిమిళ్ళ నోము నోచుకున్నారు. మంత్రి కుమార్తె నీళ్ళాట రేవు వద్ద వాయనమిచ్చింది. అందువల్ల పరమేశ్వరుడు ఆమెకు నిత్య సంపదలను అనుగ్రహించాడు. రెండవ సంవత్సరము ఆమె చెట్టు కొమ్మ క్రింద వాయనమిచ్చింది. అందుకా పరమేశ్వరుడు అనుగ్రహించి శక్తిమంతులైన కుమారులను ఇచ్చాడు. మూడవ సంవత్సరము గుడిలో వాయనమిచ్చింది. గౌరీ దేవి సంతసించి ఆమెకు అయుదవతనాన్ని ఇచ్చింది. ఈ విధముగా మంత్రి కుమార్తె సిరిసంపదలు సత్సంతానము అయిదవతనము కలిగి సుఖముగా జీవిస్తు ంది

రాజు కుమార్తె నోముపట్ల శ్రద్ధా భక్తులు లేక అశ్రద్ధ చేసినందువల్ల ఆరోగ్యాన్ని కోల్పోయి దీన పరిస్థితులలో అలమటిస్తు ంది పార్వతి ఆమె దుస్తుతి చూసి పరమేశ్వరునికి వివరించింది. రాజుకుమార్తే పరిస్థితిని విచారించింది. అంట ఆ పరమేశ్వరుడు రాజుకుమారినన్న గర్వంతో నోమును వుల్లన్ఘిన్చుతచే ఆమె ఈ దుస్థితికి కారణమని తెలుసుకున్న అమ్మవారు రాజకుమారికి కలలో కనబడి కార్తీక చలిమిళ్ళ నోమును భక్తి శ్రద్ధలతో చేసుకున్నట్లయితే శుభములు కలుగునని చెప్పింది ఆ మాటలకు రాజ కుమార్తె చలించి కార్తీకచలిమిల్లు నోమును కాదు భక్తితో నోచుకుంది. ఆమె కష్టాలు తొలగిపోయాయి. సంతోషముతో సుఖముగా జీవించసాగింది.

ఉద్యాపన: ఈ నోమును కార్తీక పౌర్ణమినాడు చేపట్టి మూడు సంవత్సరాలు చెయ్యాలి. మొదటి ఏట ఐదు మానికల బియ్యంతో చలిమిడి చెయ్యాలి. ఆ చలిమిడిని ఐదుగురు ముత్తైదువులకు, రెండవయేట పడి మానికల బియ్యమును పదిమదికి మూడవయేట పదిహేను మానికల బియ్యం చలిమిడిని పదిహేను మంది పేరంటాల్లకు వాయనమివ్వాలి.

sakalapoojalu